# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి





మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 10 ఏప్రిల్ 2025


## రోగాలను రెచ్చ గొడుతున్న మినరల్ వాటర్ ప్లాంట్లు

### - పట్టణాల్లో నీటి మాఫియా దందా భయానకం
### -ప్రజల ప్రాణాలతో చెలగాటం

కంది మేజర్ న్యూస్ : వేసవి తీవ్రత మధ్య ప్రజల తాహ తీర్చే మినరల్ వాటర్ పేరిట రోగాల్ని పంచే నీటి మాఫియా రంగంలోకి దిగింది. సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమైన పట్టణాల్లో సంగారెడ్డి పటాన్ చెరు సదాశివపేట జోగిపేట్ నారాయణఖేడ్ జయరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డులో పదుల సంఖ్యలో అనుమతుల్లేని మినరల్ వాటర్ ప్లాంట్లు గెలుస్తున్నాయి కనీస ప్రమాణాలు పాటించక, అనేక ఆరోగ్య సమస్యలకు కారణమవుతున్నాయి. శుద్ధి ప్రక్రియ లేని నీరు బాటిళ్లలో నింపి ప్రజలపై అమ్మకాలు కొనసాగిస్తున్న ఈ దందా పై అధికారులు మాత్రం నిశ్శబ్దంగా ఉన్నారు.

**అనుమతుల్లేని ప్లాంట్ల దందా**

జిల్లాలోని మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్లు విపరీతంగా పెరిగాయి. ఇంట్లోని బోర్లను ఉపయోగించి నీటిని మినరల్ వాటర్గా అమ్ముతున్నారు. ప్లాంట్లలో బైఓ కెమికల్స్ శుద్ధి ప్రక్రియ లేకుండానే నీరు బాటిళ్లలో నింపుతున్నారు. కొన్ని చోట్ల ఫిల్టర్ లేకుండానే నేరుగా ట్యాంకుల్లో నిల్వ చేసి విక్రయిస్తున్నారు.

**నిబంధనలు గాలికి ప్రజలపానాల మీదికి అన్నట్లు**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహణకు BIS%సర్టిఫికేట్, మైక్రోబయోలాజికల్ టెస్టింగ్ ల్యాబ్, శుద్ధి పరికరాలు తప్పనిసరిగా ఉండాలి. కానీ ఏ ఒక్క ప్లాంట్ ఈ ప్రమాణాలు పాటించక పోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. బాటిల్స్ పై తేదీలు, బ్యాచ్ నంబర్లు లేకుండా మార్కెట్లో విక్రయాలు జరుగుతున్నాయి.

**వైద్యుల హెచ్చరికలు - ప్రజల ఆరోగ్యంపై ముప్పు**

అనుమతులు లేని ప్లాంట్ల నీరు త్రాగడంతో ప్రజలు కలరా, టైఫాయిడ్, జాండిస్, చర్మ వ్యాధుల బారిన పడుతున్నారని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇరుగు పొరుగు జిల్లాల నుంచి ప్లాంట్లను తరలించి ఇక్కడ పెట్టుకుంటూ,



స్థానిక నీటిని ముసుగుగా ఉపయోగిస్తున్నారు.

**అధికారుల మౌనం - మాఫియాకు వెన్నుదన్ను..?**

పరిస్థితిని చూస్తే అధికారులు మామూల్లకు మోహిమ్మడై మాఫియాకు వెన్నుదన్నుగా మారినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానికులు నిరంతరం ఫిర్యాదులు చేస్తున్నా స్పందన లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఫుడ్ సేఫ్టీ అధికారులు నీటి నమూనాలు సేకరించే అధికారులు , మున్సిపల్, శానిటరీ గ్రామ పంచాయతీ అధికారుల నుంచి ఇప్పటివరకు ఎలాంటి తనిఖీలు జరగలేదని సమాచారం.

**కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**

"ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వాటర్ మాఫియాపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. 1964 ఫుడ్ సేఫ్టీ & స్టాండర్డ్స్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలి," అని స్థానికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో మినరల్ వాటర్ ప్లాంట్ల పై సమగ్ర విచారణ జరిపి ఆరోగ్య ప్రమాణాలు పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## శుక్రవారం మెదక్ కీ ఎంపీ రఘునందన్ రావు

### : ఎమ్మెల్సీచెన్నమైల్ అంజి రెడ్డి, ఎమ్మెల్సీమల్కా కొమురయ్య



కొల్చారం మేజర్ న్యూస్: రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు ఉదయం 10 గ ల కు మెదక్ పట్టణానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ శ్రీ చెన్నమైల్ అంజి రెడ్డి మరియు టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య విచ్చేయుచున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో బైక్ ర్యాలీ మరియు ఆత్మీయ అభినందన సభ ఉంటుంది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంట్ సభ్యులు ఎంపీ మాధవనేని రఘునందన్ రావు విచ్చేయనున్నారు. కావున బూత్ కమిటీ సభ్యులు, మరియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు, మండలాల్లోని సీనియర్ నాయకులు, జిల్లా రాష్ట్ర నాయకులు అందరూ పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కొల్చారం మండల బిజెపి నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. సమయానికి ఉదయం 10:00 కు బిజెపి జిల్లా కార్యాలయానికి రాగలరుహరీష్ కొల్చారం మండల బిజెపి అధ్యక్షులు.

## సూర్య కథనాలకు స్పందన

### ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలపై రెవెన్యూ శాఖ దాడులు




కంది, సూర్య మేజర్ న్యూస్: 'ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు' అనే వార్తా కథనానికి స్పందనగా రెవెన్యూ అధికారులు చొరవ చూపారు. కంది మండలంలోని కంది గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 615లో ప్రభుత్వ భూములపై నిర్మించిన అక్రమ కట్టడాలను బుధవారం జెసిబి సహాయముతో తొలగించారు. ఈ సందర్భంగా కంది తహసీల్దార్ ఆశాజ్యోతి మాట్లాడుతూ, "మండలంలోని ఎక్కడైనా ప్రభుత్వ భూముల్లో అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటాం," అని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించడానికి ప్రయత్నించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంగయ్య గ్రామపంచాయతీ కార్యదర్శి విద్యాధర గౌడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పర్యవేక్షిస్తున్న ఎంపీడీవో




నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ మునిగేపల్లి గ్రామ పరిధిలోని ఉపాధి హామీ పథకం కింద బుధవారం ఉపాధి హామీ కూలీలలకు పర్యవేక్షించి అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో సంగ్రామ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం సరైన టైమ్ 7 కి వచ్చి 11 వరకు పనిచేసి వెళ్లాలని వారికి తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అధికారులు పదేపదినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి

### : మెదక్ ఆర్డీవో రమాదేవి




మిగతా 8లో

సూర్య
www.suryaa.com
గురువారం
10 ఏప్రిల్ 2025

# రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల స్వీకరణ : ఎంపీడీవో రాజిరెడ్డి




రామాయంపేట మేజర్ న్యూస్: రాజీవ్ యువ వికాస్ పథకాన్ని మండల యువకులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎంపీడీవో రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియం చేసుకోవాలన్నారు. మండలంలో ఇప్పటివరకు ఆఫ్ లైన్ దరఖాస్తులు 400 వచ్చాయని ఆన్ లైన్ ద్వారా చేసుకున్నటువంటి దరఖాస్తుల వివరాలు అందించలేదని దరఖాస్తు చేసుకున్న వారు తప్పకుండా ఎంపీడీవో కార్యాలయంలోవారి వివరాలను అందించాలన్నారు. ఈ ప్రక్రియ ఈనెల 14 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ ధర పెంచిన కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం

## సామాన్య ప్రజలపై భారాలు వేయడం దుర్మార్గం : సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి భాస్కర్



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: కేంద్ర బిజేపీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పైన 50 రూపాయలు పెంచడాన్ని నిరసిస్తూ దుబ్బాక మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు.అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజల పైన భారాలు మోపుతూ గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు.గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ పైన 50 రూపాయలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం ప్రజల పైన మోయలేని భారాలు మోపడమే అని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగలేదని అయినా దేశ ప్రజానీకంపై కేంద్ర ప్రభుత్వం భారాలు మోపుతుందని ఇప్పటికే దేశంలో పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలతో సతమతమవుతున్న సాధారణ ప్రజలపైన కేంద్ర మోడీ సర్కార్ దుర్మార్గంగా ధరలు పెంచుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలోని బడా కార్పొరేట్ ధనవంతులకు లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేస్తూ అనేక సబ్సిడీలు కల్పిస్తూ ధనవంతులకు మేలు చేస్తూ ప్రజల పైన భారాలు వేస్తు దేశ ప్రజలను మోసం చేస్తుందన్నారు. 2014 ఎన్నికల ముందు 400 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ఈరోజు 900 కు చేరుకోవడం ప్రజలను ఆర్థిక దోపిడీ చేయడమే తప్ప ప్రజలను ఎక్కడ ఆదుకోవడానికి ఈ కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.లేనియెడల ప్రజలు ఈ కేంద్ర బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధపడుతున్నారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ దుబ్బాక టౌన్ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ సాజిద్ లక్ష్మీనరసయ్య రాజు మహేష్ మల్లికార్జున్ మల్లేశం రఫీ తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న

## : దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గ పరిధిలో దౌల్తాబాద్ మండలం గాజులపల్లి నుండి దొమ్మాట ముత్యంపేట సూరంపల్లి వరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండలం పార్టీ నాయకులతో కలిసి పాదయాత్రలో దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానపరచడం అంటే యావత్ మన దేశాన్ని అవమానపరిచినట్లే అన్నారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాసామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు. డివిజన్ స్థాయి మండల స్థాయి బూత్ స్థాయి పార్టీ నాయకులు కార్యకర్తలు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం దౌల్తాబాద్ మండల కేంద్ర పరిధిలోని ముఖ్యమంత్రి సి ఎం అర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ అధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగం-సామాజిక న్యాయంపై ఉపన్యాస పోటీలు

సిద్దిపేట:మేజర్ న్యూస్:అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ స్టడీ సెంటర్ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 12న భారత రాజ్యాంగం -సామాజిక న్యాయం అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాసం ఉంటుందని ముఖ్య వక్తగా మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా:కె.హుస్సేన్ హాజరవుతారని చెప్పారు సిద్దిపేట డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కో ఆర్డినేటర్ ఎమ్.శ్రద్ధానందం.ఈ మేరకు బుధవారం పత్రికా ప్రకటన ద్వారా వారు వివరాలు తెలియజేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ హైదరాబాద్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాము ఈనెల 12న భారత రాజ్యాంగం-సామాజిక న్యాయం అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాసంతో పాటు 13న భారత రాజ్యాంగ ప్రవేశికను ఎలా అర్థం చేసుకున్నారు అనే అంశంపై విద్యార్థుల చేత ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నామని ఈ ఉపన్యాస పోటీల్లో జిల్లా వ్యాప్తంగా ఆసక్తిగల విద్యార్థినీ,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటాలని పిలుపిచ్చారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహంతో పాటు బహుమతులు అందజేస్తామని తెలిపారు.



# మేడికుంద గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల మరియు బీసీ కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలంలోని, మేడికుంద గ్రామంలో బీసీ కాలనీ మరియు ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణ0లో బుధవారము నాడు 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించినారు .సిసి రోడ్డు నిర్మించుటకు, ఎన్ఆర్ఈజీఎస్ క్రింద 10 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు, ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర రాజనర్సింహకు గ్రామస్తులు ధన్యవాదములు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో



ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, హెడ్మాస్టర్ సాయికృష్ణ, శంకరప్ప, ఈశ్వరమ్మ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

## మార్కుక్ తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ మ్యాకల కనకయ్య ముదిరాజ్



మర్కుక్ మేజర్ న్యూస్: మండలం లోనిపాములపర్తి గ్రామనికి చెందిన పిట్ల సాయిలు వయస్సు 40స" మంగళవారం అనారోగ్యం తో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ బుధవారంమృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు పాములపర్తి బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్ ఉప్పరి యాదగిరి జుట్టు సుధాకర్ బోయిని కరుణాకర్ చిన్నబోయిని లక్ష్మన్ చెక్కల నర్సింలు కొట్టాల మహేష్ తదితరులు వున్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నిర్మల జగ్గారెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్: కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజు గౌడ్ వాళ్ళ తండ్రి దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఈ సందర్భంగా ఆమె రాజు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటుందని తెలిపారు. కొండాపూర్ మండలం మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి భాస్కర్ రెడ్డి మారేపల్లి మాజీ సర్పంచ్ బి వెంకటేశం గౌడ్ పాల్గొన్నారు.

# వట్టిపల్లి మండల ,డిప్యూటీ ఎమ్మార్వో గా , బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలం డిప్యూటీ ఎమ్మార్వోగా చంద్రశేఖర్ బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించినారు. ఇప్పటివరకు డిప్యూటీ ఎమ్మార్వోగ పని చేసిన షంబిరెడ్డి ఆందోల్ ఆర్డిఓ ఆఫీసుకు బదిలీపై వెళ్ళినారు. శంబిరెడ్డి గత ఐదు సంవత్సరాల నుండి వట్పల్లి మండలంలో పనిచేసి ,ప్రజల, రైతుల మన్నన పొందినారు. మంచి పేరు తెచ్చుకున్నారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ, వట్టిపల్లి మండలంలోని ప్రజలకు రైతులకు సేవ చేసే భాగ్యం కలిగినందుకు, తోటి ఉద్యోగస్తులతో కలిసి ,మంచి సేవ అందిస్తానన్నారు.

# జాలపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

దూల్మిట్ట/మేజర్ న్యూస్: దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న, ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరి కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోల సాయిలు, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, జిల్లా నాయకులు నారోజు శ్రీనివాస్, సి సి నర్సింలు, గ్రామైక్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ది సాగు భాష.. రేవంత్ రెడ్డిది చావు భాష

**- కేసీఆర్ తెలంగాణను నిలబెట్టిండు, రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు - ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది**
**- రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పినట్టే కదా.. - ఈనెల 27న బీఆర్ఎస్ పార్టీ వరంగల్ సభను విజయవంతం చేయండి : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**



రామచంద్రపురం మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ది సాగు భాష అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది చావు భాష అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శించారు. బుధవారం భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి మొక్కులో భాగంగా ఆదర్శ్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ తరపున పటాన్ చెరు నియోజకవర్గం కో ఆర్డినేటర్ గా నియమించిన సందర్భంగా బీరంగూడ స్వగృహం నుండి రుద్రారం గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవాలయం వరకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులతో కలిసి పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు, సింధు ఆదర్శ్ రెడ్డిలతో కలిసి సిద్ధి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదల స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ... ఈరోజు రాష్ట్రమంతా కేసీఆర్ వైపు చూస్తున్నదని అన్నారు. ఏడాది పాలనలో ప్రజలకు పాలేవో నీళ్ళేవో అర్థం అయిపోయిందని చెప్పారు. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవు అన్నది ప్రజలకు అర్థమయిపోయిందని అన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నెరవేర్చారా అని ప్రశ్నించారు. మేము వస్తే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు వాపసిస్తామని అన్నారు. ఇప్పుడేమో 16 వేల ఎకరాలు ఫార్మా సిటీ కోసం స్వీకరిస్తామని ప్రకటించారని తెలిపారు. జీవో 58, 59 కింద ఇదే పటాన్ చెరు నియోజకవర్గంలో వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశామని చెప్పారు. రేవంత్ రెడ్డి వచ్చినాక 58, 59 జీవో బందు పెట్టిండు, పైసలు కట్టినోళ్లకు కూడా పట్టాలు ఇవ్వడం లేదని అన్నారు. రుణమాఫీ అసలు ఇయ్యాల్సింది 49 వేల కోట్లు, అసెంబ్లీలో చెప్పింది 31 వేల కోట్లు, ఇచ్చింది 15, 16 వేల కోట్లు కూడా లేదన్నారు. వానకాలం యాసంగికి ఎగ్గొట్టిన రైతుబంధు డబ్బులు 14,000 కోట్లు రుణమాఫీకి పెట్టిండని అన్నారు. 50% రుణమాఫీ కూడా కాలేదు, రైతుబంధు రాలే, 4000 పెన్షన్ రాలే, అక్కచెల్లెళ్లకు మహాలక్ష్మి పెన్షన్ రాలేదన్నారు. కేసీఆర్ ఎన్నికల హామీ ఇవ్వకపోయినా 13 లక్షల పేదింటి ఆడపిల్లల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారని తెలిపారు. కేసీఆర్ ఉన్నప్పుడు దేశ జీఎస్టి వృద్ధి రేటు కంటే ఎప్పుడూ ఎక్కువగానే ఉన్నాం తప్ప తక్కువగా లేమన్నారు. కేసీఆర్ చెట్లు పెడితే రేవంత్ రెడ్డి వాటిని నరుకుతున్నాడని అన్నారు. మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమి తీసుకొని అక్కడ చెట్లని నరికేసిండు, నిన్న హెచ్ సీయు భూముల్లో 400 ఎకరాల అడవుల్లోనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు. ఏం పాపం చేశాయని మూగజీవాల ఉసురు పోసుకుంటున్నావు రేవంత్ రెడ్డి అన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కులగొడుతున్నారని, ఒక చిన్న పిల్ల వాళ్ళ నాన్న కొనిచ్చిన వాటర్ బాటిల్ తీసుకొని వస్తాను అన్నా వినకుండా ఇల్లును కూలగొట్టారని చెప్పారు. రేవంత్ రెడ్డి మాట్లాడితే పేగులు మెడలో వేసుకుంటా, తొక్కుతా, చంపుతా, తొడలదర కొడతా ఇలాంటి భాష రేవంత్ రెడ్డిది అన్నారు. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయిందని అన్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రి రేవంత్ రెడ్డి కేసులు పెడితే ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటాడు అంట, ఇదేమి రాజ్యం, తోక కుక్క నాడిస్తున్నదా, కుక్క తోక నాడిస్తున్నదా అర్థం కావడం లేదన్నారు. హైడ్రా హైడ్రా అని ఆర్నెల్లు ఉరికిండు, ఎల్లంకలపడ్డాడు అన్నారు. పటాన్ చెరు ఇండస్ట్రియల్ ఏరియాలో వారానికి రెండు రోజులు పవర్ హాలిడే ఇచ్చేదాన్ని, కేసీఆర్ వచ్చాక పవర్ హాలిడేలు ఎత్తేసి 24 గంటలు నాణ్యమైన విద్యుత్ ఇచ్చామన్నారు. దేశానికి నెంబర్ వన్ గా తెలంగాణ తీర్చిదిద్దింది కేసీఆర్ అన్నారు. మళ్ళీ బీఆర్ఎస్ రావాలి కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. పార్టీ కొరకు కష్టపడిన నాయకులకు తగిన గుర్తింపు, గౌరవం లభించే విధంగా ఆ బాధ్యత





నేను తీసుకుంటాను, కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుందని తెలిపారు. ఏప్రిల్ 27 వరంగల్ మీటింగ్ ను విజయవంతం చేయాలని, పటాన్ చెరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు కదిలి రావాలని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కొరకు నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు అందరూ కలిసి పని చేయాలని మాజీ మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నాయకులు మధుసూదన చారి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లేపల్లి సోమిరెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకటేశం గౌడ్, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గరుడ రథోత్సవం

**- సీతారామచంద్రస్వామికి మంగళ హారతులతో కుటుంబ సమేతంగా భక్తులు స్వాగతం - మహా అన్నదాన ప్రసాదాల కార్యక్రమం - వివిధ గ్రామాల నుండి భక్తులకు సకల వసతులు కల్పించిన కుకునూరుపల్లి భక్త బృందం**



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా బుధవారం గరుడ రథోత్సవం ఘనంగా నిర్వహించారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో రామాలయం నుండి గరుడ రథోత్సవం పురవీధుల గుండా సీతరామచంద్రస్వామి గోవింద గోవిందా అటు ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నాయి. స్వామివారికి మంగళ హారతులుతో కుటుంబ సమేతంగా భక్తులు స్వాగతం పలుకుతూ గరుడ రథోత్సవం ముందుకు సాగింది. సికింద్రాబాద్ ఇస్కాన్ టెంపుల్ భజన బృందం మరియు మహిళల కోలాట బృందం ఆటపాటాలతో భక్తులను అలరించాయి. పురవీధుల గుండా స్వామివారి రథోత్సవం ముందుకు సాగుతూ వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు మాహ అన్నదాన కార్యక్రమాలు వివిధ రకాల ప్రసాదాలు మంచినీటి వసతులు కల్పించిన కుకునూరుపల్లి భక్త బృందం ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# సీఎంఆర్ ఎఫ్ చెక్కు అందజేత



మునిపల్లి మేజర్ న్యూస్ః మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 36మంది సీఎంఆర్ ఎఫ్ లబ్దిదారులకు బుధవారం నాడు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన మునిపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో రాయికోడ్ మార్కెట్ కమిటీచైర్మన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్, ఎంపీడీఓ డాక్టర్ హరినందన్ రావులు సీఎంఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు సీఎం సహాయనిధి ఉన్నదని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సీఎం ఫండ్ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ బుర్కల పాండు, మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తాటిపల్లి సురేష్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బసవేశ్వరస్వామి జయంతిని

**అధికారికంగా నిర్వహించాలి: వీర శైవ సమాజం నేత శివప్ప**




సిద్దిపేట:మేజర్ న్యూస్:ఈ నెల 30న వీర శైవ సమాజం ఆరాధ్య దైవం బసవేశ్వర స్వామి జయంతి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శివప్ప తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వీరశైవ సమాజం నాయకులతో కలిసి శివప్ప మాట్లాడుతూ బసవేశ్వర స్వామి జయంతి సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేసి ఆయన జయంతిని అధికారికంగా జరపాలని కోరారు. బసవేశ్వరస్వామి జయంతిని కుల,మతాలకు అతీతంగా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో బసవేశ్వర స్వామి జయంతిని అధికారికంగా నిర్వహించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆకుల బద్రప్ప,ప్రశాంత్,కర్నె నాగరాజు,బావుపల్లి యాదగిరి,గందే శివకుమార్, బావుపల్లి వీరేశం,గరుగుపల్లి పల్లి రాజమౌళి,శంకరశెట్టి శివలింగం,బద్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



కంది సూర్య మేజర్ న్యూస్: కంది మండల పరిధిలోని కింగ్స్ హోటల్ సమీపంలో బుధవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. సంఘటనా స్థలానికి చేరుకున్న సంగారెడ్డి రూరల్ ఎస్సై రవీందర్ సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడు సుమారు 30 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సులో ఉండే అవకాశమున్నదని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని సంగారెడ్డిలోని ప్రభుత్వ మార్చురీకి తరలించినట్టు వెల్లడించారు. మృతుడి వివరాలు తెలిసినవారు లేదా అతన్ని గుర్తించే వారు కింది నెంబరుకు సంప్రదించవచ్చని ఎస్సై రవీందర్ విజ్ఞప్తి చేశారు: 78126 65746.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని గ్రామాల్లోని యువతీ యువకులకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కొల్చారం మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి యువకుల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం యువకులకు ఒక మంచి అవకాశం అని ఒక ప్రకటనలో తెలియజేశారు రాజీవ్ యువ వికాస్ పథకం ఈనెల 14 వరకు పొడిగించింది ప్రభుత్వం ఇస్తున్న ఈ అవకాశాన్ని యువకులు వినియోగించుకోవాలి.

# సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ : జిల్లా కలెక్టర్.మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని దుబ్బాక మండలం లోని హబ్సిపూర్ గ్రామ పరిధిలో గల మహాత్మ జ్యోతి బా పూలే తెలంగాణ బిసి సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి బుధవారం రోజున సందర్శించారు. ఈ గురుకులంలో 391 మంది విద్యార్థులు ఉంటున్నారని, డార్మెంటరీ గదులు, మరుగుదొడ్ల రిపేర్లు, కిటికీలు తలుపులు రిపేర్లు మరియు డైనింగ్ హాల్ కావాలని ప్రిన్సిపల్ భూపాల్ రెడ్డి కలెక్టర్ కు తెలిపారు.వంట గదిలో వండిన అన్నం కూరలను పరిశీలించి రుచి చూసి కూరల్లో ఉప్పు సరి సమానంగా వేయాలని, తాజా కూరగాయలు



వాడాలని, వంటగది పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేలా చూసుకోవాలని, కొత్త డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని వంట సిబ్బందికి కలెక్టర్ తెలిపారు. స్టోర్ గదిని పరిశీలించి పసుపు, కారం, నూనె ఇతరత్రా వస్తువులు నాణ్యత పరమైన మాత్రమే వాడాలని కాలం చెల్లిన సరుకులు వాడకూడదని ఎల్లప్పుడూ స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలని తెలిపారు.మరుగుదొడ్లను పరిశీలించి ఎల్లప్పుడూ రన్నింగ్ వాటర్ వచ్చే విధంగా మరియు బ్లీచింగ్ చేయాలని తెలిపారు.8వ తరగదిలలోకి వెళ్లి పిల్లలతో అప్యాయంగా పలకరించారు. అన్ని సదుపాయాలు బాగున్నాయా అని విద్యార్థులను అడగ్గా బాగానే ఉన్నాయని తెలిపారూ. స్టడీ అవర్స్ లో గణిత సమస్యలను ఎక్కువగా ప్రాక్టీస్ చెయ్యాలని సూచించారు. ప్రస్తుతం దర్మటరి 2 గదులు, మరుగుదొడ్ల డోర్స్, తరగతి గదులకు కిటికీలు తలుపులు, మైదానంలో కూర్చొని తినే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ డబ్ల్యూ ఐ డి సి ఏఈకి కావాల్సిన అన్ని పనుల్లో వారికి తెలిపి ఎస్టిమేట్ సిద్ధం చేస్తాడని ప్రాధాన్యత ప్రకారం అన్ని సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. పనులు పూర్తి అయ్యకా మళ్లీ వస్తానని తరగతిలో చదువులో వెనకబడిన విద్యార్థుల దృష్టి సారించాలన్నారు. పాఠశాల మంచి స్వేచ్ఛ వాతవరణం బాగుందని పట్టుదలతో చదివి జీవితం బంగారు బాటలు వేసుకోవాలి విద్యార్థులకు తెలిపారు. కలెక్టర్ వెంట ఎంఈఓ ప్రభుదాస్, తహసీల్దార్ సంజీవ్, ఎంపీడీవో భాస్కర శర్మ, గురుకుల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆన్లైన్ ,ఆఫ్లైన్ బెట్టింగులలకు పాల్పడిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవు : పోలీస్ కమిషనర్.అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లాలో ఎవరైన క్రికెట్, మరే ఇతర బెట్టింగ్లకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని పోలీస్ కమిషనర్ అనురాధ బుధవారం రోజున పత్రికా ప్రకటనలో హెచ్చరించారు. ఇటీవల కాలంగా రాష్ట్రంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్ల మోజులో పడిలో వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాల్కె ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారనీ అన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడంతో ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ అందుబాటులోకి రావడంతో పాటు, సోషల్ మీడియా సైతం యువతకు మరింత చేరువ అయిందన్నారు. మోసగాళ్ళ మోసపూరితమైన ప్రకటనలు, సందేశాలకు యువత ఆకర్షితుల్కె సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ పాటు, ఇతరత్రా బెట్టింగ్ల వైపు యువత తొంగిచూడమే కాకుండా ఇంటి సభ్యులకు తెలియకుండా వీటిల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా పూర్తిగా నష్టపోవడంతో పాటు కొన్ని సందర్భాల్లో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారన్నారు. బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరిపై వుందని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో ఐపిల్ సిజన్ ప్రారంభం అయిందనీ,ఇది దృష్టిలో వుంచుకోని తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై నిఘా పెట్టాలని, ముఖ్యంగా వారు క్రికెట్ మ్యాచ్లు ప్రసారం అయ్యే సమయాల్లో వారి ప్రవర్తతో పాటు, వారు సెల్ఫోన్లలో మాట్లాడే సంభాషణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని, పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని సూచించారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో బెట్టింగ్లను కట్టడి చేసేందుకు గాను పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు . ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోవడంతో పాటు, టాస్క్ఫోర్స్తో పాటు ఇతర ప్రత్యేక బృందాలను వినియోగించుకొవడం జరుగుతోందని తెలిపారు.

బెట్టింగ్లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా డయల్ 100కు సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సూచించారు సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# పక్కాగా రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ : సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్



సిద్దిపేట:మేజర్ న్యూస్:సిద్దిపేట పట్టణంలోని స్థానిక పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల స్వీకరణ,సమాచార కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు స్థానిక మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కోసం యాభై వేల రూపాయల నుండి గరిష్టంగా నాలుగు లక్షల వరకు రాయితీతో కూడిన రుణాలను యువతకి అందించటం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టిందన్నారు. ఈనెల 14 వరకు దరఖాస్తు చివరి అవకాశం ఉందని సరైన పత్రాలను ఈ స్వీకరణ,సమాచార కేంద్రంలో అందజేయాలని సూచించారు.ఏవైనా సందేహాలు,సమాచారం కోసం ఇదే కేంద్రంలో సంప్రదించాలన్నారు.రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ పక్కాగా ఉండాలని అధికారులకు సూచించారు.ఈ సంధర్భంగా సంభందిత అధికారులు వెంట సాయి కృష్ణ,రమ్య,జ్యోతి,తదితరులున్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 27లో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని గ్రామానికి చెందిన నాయకులు బాలయ్య ఆందోళన వ్యక్తం చేశారు. 27లో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా నిర్మిస్తున్న కట్టడాలపై రెవెన్యూ యంత్రాంగానికి ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యమన్నారు.సామాన్య ప్రజలు కట్టుకుంటే తక్షణమే స్పందించే రెవెన్యూ అధికారులు, కళ్ళ ముందే అక్రమ నిర్మాణాలు చేపడుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# చెల్లాపూర్లో వడ్ల కొనుగోలు కేంద్రన్నీ

## ప్రారంభించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

### - రెండవ వార్డ్ మాజీ కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి..



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ వార్డ్ మెప్మ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రన్నీ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. రెండవ వార్డ్ మాజీ కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మెప్మ రేణుక ఏవో ప్రవీణ్ అర్పిలు మహిళా సమక్య సంఘాలు నాయకులు వార్డ్ ప్రజలు హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు అమలు చేసి గ్రామాల్లో తిరగాలి



మద్దూరు/మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి గ్రామాల్లో తిరగాలని బిఆర్ఎస్ పార్టీ దూల్మిట్ట మండల నాయకులు, ముదిరాజ్ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి సాగర్ ముదిరాజ్, అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు పేద ప్రజలకు 6 గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిందని. అధికారంలోకి వచ్చాక అవి అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లోకి వెళ్ళేందుకు ఎలాంటి దారులు లేకపోవడంతో బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు చెప్పుకొని గ్రామాల్లో తిరుగుతున్నారని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భారతదేశంలో ఎక్కడ లేని విధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయలేదని ఆయన తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు అంబేద్కర్ పై ఉన్న అభిమానంతో సచివాలయానికి అంబేద్కర్ సచివాలయం పేరు పెట్టాడని హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి తన అభిమానాన్ని చాటుకున్నాడని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు.

# పోషణ అభియాన్ ఆధ్వర్యం లోని పోషణ పక్షం కార్యక్రమాన్ని

## విజయవంతం చేయాలి : అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....ఈ నెల 8 నుంచి 22 వరకు పోషణ అభియాన్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా, స్త్రీ ,శిశు సంక్షేమ,వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ,వైద్య శాఖ,పంచాయతీ రాజ్ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం ముఖ్యంగా మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత పై , 2. పోషణ ట్రాకర్ లో లబ్ధి దారుల రిజిస్ట్రేషన్ ల పై అవగాహన, 3. పోషణలోపు ఉన్న పిల్లలను గుర్తించి పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషక ఆహారం కార్యక్రమంలో నమోదుచేసి వారి పోషణ స్థితిని మెరుగుపరిచే అవగాహన కార్యక్రమాలు , 4. ఊబకాయాన్ని తగ్గించే విధంగా జీవనశైలిలో మార్పులు తీసుకొచ్చే విధంగా ఈ కార్యక్రమల ఉద్దేశం అన్నారు.జిల్లాలో పోషకాహార లోపాన్ని తగ్గించడం ద్వారా పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు , కౌమార బాలికల ఆరోగ్యాన్ని మెరుగుపరచమే అని అన్నారు.రక్తహీనత ,తక్కువ బరువుతో జననాలు ,పోషకాహార లోపాలను తగ్గించడానికి లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.ఏప్రిల్ 8 నుంచి 22 వరకు జిల్లా వ్యాప్తంగా పోషణ పక్షం కార్యక్రమాలను నిర్వహించి, గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు దీని ఉద్దేశాన్ని అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు .గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహార అవసరాలను వివరించలన్నారు.ఆహార పదార్థాల శక్తిని





తెలియజేయడం , ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను ప్రోత్సహించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరచాలన్నారు.ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ లలిత కుమారి, డి ఆర్ డి ఓ జ్యోతి, జిల్లా వైద్యాధికారి, గాయత్రి దేవి, జడ్పీ సీఈవో జానకి రెడ్డి , ఇంజినింగ్ శాఖ అధికారులు, సీడీపివోలు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకము గడువు ఈ నెల 15 వరకు పెంపు

## - జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....భారత ప్రభుత్వం, కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు అందించే 'ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకము' రెండవ దశ దరఖాస్తు గడువు ఈనెల 15 వరకు అనగా తేదీ: 15-04-2025 వరకు పొడిగించారాని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.
ఈ ఇంటర్న్ షిప్ కి ఎంపికైన విద్యార్థులకు నెలవారి భత్యం రూ. 5000/- రూపాయలు మరియు ఒకేసారి రూ. 6000/- మంజూరు చేయబడతాయనీ 12 నెలల ఇంటర్న్ షిప్ కాలవ్యవధిలో కనీసం 6 నెలలు ఉద్యోగ శిక్షణ ఉంటుందనీ ,ఈ ఇంటర్న్ షిప్ ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకుంటాయాన్నారు,ఈ ఇంటర్న్ షిప్ పథకానికి కావలసిన అర్హత ప్రమాణాలు: 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారై ఉండాలి, కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదు, 10"12th / ఐటిఐ / పాలిటెక్నిక్ డిప్లొమా లేదా డిగ్రీ పూర్తయి ఉండాలి. గత సంవత్సర కుటుంబ ఆదాయం రూ.8 లక్షల లోపు కలిగి ఉండాలి. దరఖాస్తు చేయు విధానం: pminternship. mca. gov.in పోర్టల్ సందర్శించి లాగిన్ చేయలని యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి వారి భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవడానికి ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోవలన్నారు.

# చౌక ధరల దుకాణాల ద్వారా ఆహార భద్రత కార్డు దారులకు ఉచిత సన్నబియ్యం

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిది: ధనవంతులు తినే బియ్యమే పేదవాళ్ళు తినాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా ఆహార భద్రత కార్డు దారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం టేక్మాల్ మండల్ చంద్రు తండా లో లంబాడా సామాజిక వర్గానికి చెందిన రమావత్ పీరియ ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యం భోజనాన్ని వారి కుటుంబ





సభ్యులు ఇతర జిల్లా అధికారులతో, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ భోజనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉగాదిన ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీతో ఇలాంటి పేదవారికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. సన్నబియ్యంతో భోజనం సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. పేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ఆహార భద్రతా కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. సన్నబియ్యం పంపిణీతో పేదవారి కళ్ళలో ఆనందాన్ని స్వయంగా చూశానని కలెక్టర్ అన్నారు. సన్నబియ్యం లబ్దిదారుని కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, సంతృప్తి ఇచ్చిందని అన్నారు. భోజన అనంతరం కలెక్టర్ రమావత్ పీరియ కుటుంబ సభ్యులకు శాలువా బహుకరించి ,స్వీట్స్ అందజేశారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.
జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని చౌక ధరల దుకాణాలకు సన్నబియ్యం స్టాకు చేరినట్లు తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య,తాసిల్దార్ తులసిరాం, ఎంపీడీవో విటల్ తదితరులు పాల్గొన్నారు

# పరామర్శ

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మనూర్ మండలం ఎల్గొయి గ్రామానికి చెందిన రామచందర్ అన్న నేతి నాందేవ్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని బుధవారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన ఖేడ్ మాజీ



శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట నాగలిగిద్ద మండల పార్టీ అధ్యక్షులు పండరి, నేతి. శంకర్, నేతి రాంచందర్, నేతి విఠల్ నరేష్ రావు, మొహమ్మద్ సమి, మొహమ్మద్ రఫీ, భూమన్న, నేతి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నివీర్ దరఖాస్తు గడువు

## ఈ నెల 25 వరకు పెంపు

### - జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: భారత సైన్యంలో అన్ని కేటగిరిలో నియామకం కోసం వెలువరించిన దరఖాస్తు గడువు పెంచినట్లు జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.భారత సైన్యంలో నియామక సంవత్సరం 2025-26 కొరకు అగ్నివీర్ (అన్ని కేటగిరీలు), జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్లు/ ఇతర హోదాల నియామక నోటిఫికేషన్ను 2025 మార్చి 12న www.joinindianarmy.nic.in వెబ్ పోర్టల్లో విడుదల చేయబడినదన్నారు. అగ్నివీర్ జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్లు/ ఇతర హోదాల నియామకానికి సంబంధించిన ఆన్లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్షకు నమోదు గడువును 2025 ఏప్రిల్ 25 వరకు పొడిగించారన్నారు. ఆసక్తి, అర్హతలు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలకు

## అన్ని ఏర్పాట్లు పూర్తి - కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే గారి 199వ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటన లో తెలిపారు. తేదీ 11-04-2025, శుక్రవారం నాడు సంగారెడ్డి పట్టణంలోని ఆర్ & బి కార్యాలయం ప్రక్కన ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జయంతిని ఘనంగా జరిపేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వివరించారు. మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అరించిన పిదప శాంతి నగర్ /కల్వకుంట రోడ్డులో ఏర్పాటు చేయనున్న సభలో సామాజిక న్యాయం, సమానత్వం పట్ల ప్రజల్లో అవగాహన పెంచేలా ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, యువత, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, జయంతిని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

# రాజీవ్ యువ వికాసం రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్....సంగారెడ్డి జిల్లాలో నివసించే షెడ్యూల్ కులాలకు చెందిన అర్హులైన అభ్యర్థులు రాజీవ్ యువ వికాసం రుణాలకు నిరుద్యోగులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామాచారి సూచించారు.




ఈ నెల 14వ తేది రుణ దరఖాస్తుల చివరి తేదీగా నిర్ణయించబడిన నేపథ్యంలో ఆసక్తిగల అభ్యర్థులు ఈ గడువులోపు తమ దరఖాస్తులను ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ ద్వారా సమర్పించాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.రుణాల కోసం దరఖాస్తు చేసే సమయంలో అవసరమైన పత్రాలు, అర్హత ప్రమాణాలను నిర్ధారించుకొని, సంబంధిత అధికారుల సహకారంతో పూర్తిగా భర్తీ చేయాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశం ద్వారా ఉపాధి అవకాశాలు పొందవచ్చని, గడువు మించిపోవకముందే ప్రతి అర్హ అభ్యర్థి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

# మూల్యాంకనంను పరిశీలించిన



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగ్రవాల్ బుధవారం రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనంను పరిశీలించారు.ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా జవాబు పత్రాలను సరిగా మూల్యాంకనం చేయాలని సూచించారు. అలాగే మూల్యాంకన కేంద్రం వద్ద త్రాగునీరు ఇతర అన్ని సౌకర్యాలను సమకూర్చాలని డీఈఓ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవడంలో ప్రజలు భాగస్వాములు కావాలి
## : కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: డిసిసి అధ్యక్షులు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పరిధిలోని కొమురవెల్లి మండల పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రామ్ సాగర్ , కిష్టంపేట గ్రామ పాదయాత్రలో భాగంగా జై బాపు! జై భీమ్! జై సంవిధాన్! కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో తొలుత అంబేద్కర్ , గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ,మహాత్మా గాంధీ ల చిత్రపటాలను మరియు రాజ్యాంగాన్ని చేతపట్టుకుని పాదయాత్రగా గ్రామాల్లో వాడవాడల పర్యటించారు. గ్రామ కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి కొమురవెల్లి మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ... భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి మరియు మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను చాటి చెప్పేందుకు ప్రజలంతా రాజ్యాంగాన్ని కాపాడుకోవడంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు! జై భీమ్! జై సంవిధాన్! అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ శాంతి సందేశం అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మరియు మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా భావించాలన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా పాదయాత్రలు గ్రామస్థాయి బ్లాక్ స్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి-ంలో ర్యాలీల ద్వారా కొనసాగించి ప్రజలకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించడం అలాగే రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలంతా సమాయత్తం అయ్యేలా చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు .

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో బీజేపీ నీ నడిపిస్తున్న కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని యిలాంటి పరిస్థితుల్లో ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలనీ జై బాపు జై భీమ్ జై సమ్ విధాన్ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని కొమురవెల్లి మండల ప్రజలకు






పిలుపునిచ్చారు. మన రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముందని ఈ సందర్భంగా తెలియజేసి తదనంతరం రాజ్యాంగ పరిరక్షణ కోసం అందరం కృషి చేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు... ఈ కార్యక్రమలో కో ఆర్డినేటర్ సుంకని శ్రీనివాస్ రెడ్డి, సహా కోఆర్డినేటర్ బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు నాయకులు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,మహిళా నాయకులు, పార్టీ అనుబంధ అధ్యక్షులు, కో ఆర్డినేటర్లు, ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

**-రైతులకు ఇబ్బందులకు కలగ కుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటాం**

**-చిన్నగుండవెల్లి గ్రామంలో ఐకెపి సెంటర్ ను ప్రారంభం చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజలు హరికృష్ణ**

సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: పండించిన ప్రతి గింజను తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజలు హరికృష్ణ అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం చిన్నగుండవెల్లి గ్రామం లో ఆయన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం మండల పరిధిలోని ఇర్కోడ్, తోర్నాల్, బుస్సాపూర్,పుల్లూర్,మాచాపూర్,సీతారాంపల్లి,చింతమడక గ్రామాలల్లో ఐకెపి ఆధ్వర్యంలో సీసీ లు, మహిళా సంఘంల లీడర్లు కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని, వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతుల కు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, వడ్లను అమ్ముకునేందుకు వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైటింగ్ ఏర్పాటుతోపాటు, బార్దాన్ తదితర సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. రైతులు తమ పొలాల వద్ద వడ్లను ఆరబెట్టుకుని తేమశాతం తక్కువగా ఉ



ండేలా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బుచ్చిరెడ్డి, పి ఆర్ ఏ ఈ సౌమ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మల్లారెడ్డి,సదాశివరెడ్డి, మహేందర్ రెడ్డి,పద్మారెడ్డి,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు జీవన్ రెడ్డి,రమాదేవి, గౌస్ , సీసీలు రాజయ్య, రాజమల్లు, సంధ్య, భాగ్య, మహిళా సంఘాల సీఏలు,లీడర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలలో బిజెపి మండల స్థాయి విస్తృత సమావేశం

చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండల కేంద్రంలో బీజేపీ చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ గారి ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యులందరితో సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్ రావడం జరిగింది ఆయన మాట్లాడుతూ ఈ రోజు అధికార కాంగ్రెస్ పార్టీ గ్రామాలలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ మీద చేస్తున్న యాత్రలు బూటకం ఈ రాజ్యాంగాన్ని అనేక రకాలుగా అవమానపరిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సాహెబ్ అంబేద్కర్ గారిని రెండుసార్ల ఓడగొట్టిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీని భారత రాజ్యాంగాన్ని తమ అనుకూలంగా మార్చుకొని భారత దేశంలో ఒక మ-రువలేని చీకటి సామ్రాజ్యాన్ని సృష్టించి ఎమర్జెన్సీ పెట్టిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీది ఇయ్యాల ఏ ముఖం పెట్టుకొని మేము ఈ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తున్నమని గ్రామాల్లో యాత్ర చేయవలసిన అవసరం ఏముంది భారతదేశంలో ఉన్న ప్రజలందరికీ తెలుసు ఈ కాంగ్రెస్ పార్టీ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అనేక విధాలుగా కించపరచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో వేసిన సిసి రోడ్లు నరేంద్ర మోడీ గారు పంపిన పైసల తోటే ఈరోజు గ్రామాలలో NRGS కింద రోడ్లు వేయడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ పథకాల తోటి ఈ రోడ్లు వేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం జరుగుతుంది గ్రామాలలో ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకులు అందరూ కూడా ఈ విషయాన్ని ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉంది అదే విధంగా ఈరోజు ప్రతి గ్రామంలో కూడా ప్రతి పౌరుడికి పౌరసరఫరాల శాఖ నుండి సన్నబియమిస్తున్న ఘనత నరేంద్ర మోడీ గారిని ఇయ్యాల కాంగ్రెస్ నాయకులు మేము ఈ సన్న బియ్యం ఇస్తున్నామని చెప్పి ప్రజలను మభ్యపెడుతుర్రు ఈరోజు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో గరీబ్ కళ్యాణ యోజన కింద ఒక కిలో బియ్యం ధర 39 రూపాయల తొమ్మిది పైసలు అయితే దీనిలో నరేంద్ర మోడీ గారి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వాటా ఒక కిలోకి 37 రూపాయల 52 పైసలు అదేవిధంగా ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం మేమే ఇస్తున్నామని చెప్పడం ఇది విడ్డూరం కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఒక కిలోకి కేవలం ఒక్క 1.57 పైసలు మాత్రమే ఇది భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రతి గ్రామంలో కూడా ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉంది అదేవిధంగా గ్రామాల్లో ఉన్న ప్రతి రేషన్ షాపులో నరేంద్ర మోడీ గారి ఫ్లెక్సీ పెట్టి ప్రజలందరికీ చెప్పవలసిన



అవసరం ఉంది అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, మడికొండ శ్రీనివాస్,జిల్లా %ంఎ% మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కుర్రారం బాల్ నర్సయ్య,కర్క తిరుపతి రెడ్డి,ఓ బి సి మండల అధ్యక్షులు అప్పాల బాబు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పొన్నబోయిన అనిల్ నాయకులు జూపల్లి కార్తీక్ రెడ్డి, గోపాల్ రెడ్డి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి యాసరేణి లక్ష్మీపతి, బూత్ అధ్యక్షులు బాల్ రెడ్డి, కాసుల మల్లేశం, కాల్వ మహేష్, భాను కుమార్, గర్నపల్లి రాజు, మారబోయిన మహేష్, బొజ్జ కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యం మానవ సంబంధాలను మరవొద్దు
## - పత్రిక పూర్వ సంపాదకులు కే. శ్రీనివాస్‌లి




సిద్దిపేట:మేజర్ న్యూస్:నందిని సిద్ధారెడ్డి కథలలో తెలంగాణ జీవితం ఉన్నదని పత్రిక పూర్వ సంపాదకులు,ప్రముఖ సాహిత్య విమర్శకులు కే.శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్లో మంగళవారం సాయంత్రం సిద్ధారెడ్డి బందారం కథలు పుస్తకావిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల నుంచి తెలంగాణ కథ, సాహిత్యం వెనుకబడిపోయిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కథలు వస్తే పల్లె బతుకుల గుండె ఆవిష్కరణ అవుతుందన్నారు. సిద్ధారెడ్డి పీడిత పక్షపాతి అని సాహిత్యంలో మానవీయ సంబంధాలు ఉండాలని చెప్పారు. ఈ పుస్తకం ద్వారా సాహిత్యచరిత్రలో బందారం గ్రామం నిలబడుతుందన్నారు.పల్లె జీవితాల్లో జీవన వైరుధ్యాలను ఈ పుస్తకం చాలా చక్కగా ఆవిష్కరించినట్లు చెప్పారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి వ్యవసాయ జీవితాన్ని సిద్ధారెడ్డి అద్భుతంగా అద్దాడని చెప్పారు.ఆయన సాహిత్యంలో రైతు సంతకం కనిపిస్తుందన్నారు.గ్రామీణ జీవితమే ఆయన బలమని తెలిపారు.తల్లి వేరు బంధారాన్ని ఆయన ఎక్కడ మరువ లేదన్నారు.ఆయన సాహిత్యంలో పల్లె మూలాలు స్పష్టంగా ఉంటాయని తెలిపారు.రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు నందిని సిద్ధారెడ్డి మాట్లాడుతూ పల్లె జీవితాల తండా తన సాహిత్యానికి దిక్సూచి అని చెప్పారు.తాను ఈ పుస్తకం రాయడానికి,అచ్చు వేయడానికి ప్రేరణగా నిలిచిన వారిని ఎప్పటికీ మర్చిపోనని చెప్పారు.సభలో మరసం అధ్యక్షులు రంగాచారి,ప్రముఖ కవులు పొన్నాల బాలయ్య,తైదల అంజయ్య,సిద్దంకి యాదగిరిలు మాట్లాడుతూ సిద్ధారెడ్డి బందారం కథలలో తెలంగాణ చరిత్ర ఇమిడిపోయిందన్నారు.యువ సాహిత్య కారులకు ఈ పుస్తకం చక్కటి ప్రేరణ అన్నారు.సభలో తెలంగాణ నలుమూలల నుంచి వచ్చిన కవులు,రచయితలు సిద్ధారెడ్డితో తమకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు.

# ధర్మారం గ్రామపంచాయతీని సందర్శించిన డిఎల్పి



మద్దూర్/మేజర్ న్యూస్: మండలంలోని ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని హుస్నాబాద్ డిఎల్పిఓ వెంకటేశ్వర్లు, బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నర్సరీని, డంపింగ్ షెడ్, ను పరిశీలించిన అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీఓ వీర రాజు, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లయ్య, తదితరులు ఉన్నారు.

# ఉగాది పురస్కారానికి ఎంపికైన అక్షర శిల్పి ఎజాజ్ అహ్మద్

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జర్నలిజం, విద్యా రంగాల్లో అక్షరాల ఘనతను చాటుతూ, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన ఉత్తములకు గౌరవాన్ని అందించే ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం నేడు ఏదాది భిన్నంగా నిలవనుంది. అక్షర యోధులుగా వెలుగొందుతున్న 100 మంది తెలుగు జర్నలిస్టులకు పురస్కారాలు ఇవ్వబోతుండగా, విద్యా రంగంలో అపూర్వ సేవలందించిన సిద్ధిపేట జిల్లాకు చెందిన ప్రముఖ చేతివ్రాత నిపుణులు, వ్యాఖ్యాత, న్యూస్ రీడర్ ఎజాస్ అహ్మద్ ఉగాది పురస్కార%శీ% ఈ నెల 13న అందుకోబోతున్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం, విజయవాడలో జరగబోయే కార్యక్రమంలో భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ ముఖ్య అతిథిగా హాజరై, తన స్వహస్తాలతో ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు. దీంతో పాటుగా రూ. 5 వేల నగదు, ప్రశంసా ప్రతం, 20 లక్షల ప్రమాద బీమా ఇవ్వనున్నారు. ఇందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఎజాస్ అహ్మద్ జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులకు ధన్యవాదాలు తెలిపారు. టిక టిక టిక, టిక, టికొక్కటి..” అంటూ అందమైన చేతివ్రాతను సులభంగా వ్రాసే మెళకువలు నేర్పే ఎజాస్ అహ్మద్ వీడియో యూట్యూబ్ లో 40 దేశాల్లో 10 కోట్లకు పైగా మంది ఇప్పటికే వీక్షించారు. సులభమైన రీతిలో సున్నాలు, గీతలతో లక్షలమంది చేతివ్రాతను అందంగా తీర్చిదిద్దగలిగారు. పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థులకు తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో చేతివ్రాతపై 2650కి పైగా శిక్షణా తరగతులు నిర్వహించిన ఆయన సిద్దిపేటకు చెందిన వారు 11 నవంబర్ 1965 లో జన్మించిన ఎజాస్ అహ్మద్ మొదట్లో చాలా కష్టమైన జీవితాన్ని అనుభవించాడు. పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేసి, తరువాత సిద్దిపేటలో శుభోదయ విద్యాలయం పేరిట ప్రయివేటు పాఠశాలను స్థాపించి ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దాడు. “అందమైన చేతిరాత అందరికీ సాధ్యమే” అనే పుస్తకానికి రూపకల్పన చేశారు. అది 150 సార్లు ముద్రించబడి చాలా మంది రాతను మార్చింది... మారుస్తునే ఉంది. ఎజాస్ అహ్మద్ “డిఫరెంట్ స్ట్రోక్స్” సంస్థ ద్వారాసాంఘిక సంక్షేమ, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో, కరీంనగర్ లోని అన్ని కేజీబీవీ పాఠశాలలో, భారతీ ఫౌండేషన్ ద్వారా సిరిసిల్ల జిల్లాలోని 50కి పైగా ప్రభుత్వ పాఠశాలల్లో , మెదక్ జిల్లాలోని పీఎంశ్రీ పాఠశాలల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. బ్యాక్ టు నాలెడ్జ్ సంస్థ ద్వారా ఆన్ లైన్ లో చేతివ్రాత పై శిక్షణ ఇచ్చారు. దూరదర్శన్ తో బాటు బీబీసీ ఛానల్ లోను ఆయన వీడియోలు ప్రదర్శించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలతో బాటు పలుసంస్థలు ఆయనను ఘనంగా సత్కరించాయి. కాపురాజయ్య అంతర్జాతీయ ఆర్టిస్ట్ అవార్డ్, జాతీయస్థాయిలో సీఈడీ సంస్థ వారిచే “గ్రాండ్ జ్యూరీ నేషనల్ టీచర్



2018” అవార్డు, “క్లాస్ మేట్” సంస్థ ద్వారా అవార్డు, లయన్స్ క్లబ్ వారిచే రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్, మెదక్ జిల్లా కలెక్టర్ చే “సామాన్యుల్లో అసామాన్యుడు” బిరుదు, మెదక్ ఎస్పీచే “అక్షరశిల్పి” బిరుదు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ద్వారా కీర్తి పురస్కారం అందుకున్న ఎజాస్ అహ్మద్ చేతివ్రాత నిపుణుడు మాత్రమే కాక మంచి గాయకుడు, వ్యాఖ్యాత, టీవీ న్యూస్ రీడర్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు, సభా నిర్వాహకులు కూడా. అంతేకాకుండా ఎస్సెస్సీ ఛానల్ సిద్దిపేటలో గత 20 సంవత్సరాలుగా వార్తలు చదువుతూ జీవనచిత్రం ప్రోగ్రాం ద్వారా సిద్దిపేటలోని ప్రముఖులను పరిచయం చేయడంలో ప్రముఖ పాత్ర వహించారు.

# బర్డ్ ఫ్లుతో 15 వేల కోళ్లు మృతి

*- 150 మంది పశువైద్య సిబ్బందితో*

*- 25000 కోళ్లు చంపి గుంతలో పూడ్చిన అధికారులు*



తొగుట, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కాన్గల్ గ్రామంలోని కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకినట్లు అధికారులు గుర్తించారు. గ్రామంలోని ఓ కోళ్లఫామ్లో కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకినట్లు అధికారులు తేల్చారు.బర్డ్ ఫ్లూతో కోళ్ల ఫామ్లో ఇప్పటి వరకు 15 వేల కోళ్లు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు.కాన్గల్ గ్రామంలోని పౌల్ట్రీ ఫామ్ లో బర్డ్ ఫ్లూ నిర్ధారణ కావడంతో పరిసర ప్రాంత ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.గత రాత్రి నుండి పెద్ద సంఖ్యలో అన్ని శాఖల అధికారులు పౌల్ట్రీ ఫారం వద్దకు చేరుకున్నారు. పౌల్ట్రీ ఫార్మ్ పరిసర ప్రాంతాలకు ప్రజలు ఎవరు రాకుండా ఉండేందుకు నిషేధిత ప్రాంతం అంటూ అధికారులు ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.కోళ్ల నుండి మనుషులకు వైరస్ సోకే అవకాశం ఉన్నందున గ్రామస్తులను అధికారులు అనుమతించలేదు. 150 మంది పశువైద్య అధికారులు సైతం మాస్కులను ధరించి విధులు 25000 వేల కోళ్లను చంపినట్లుగా కోళ్లు మృత్యువాత పడడంతో జెసిబి సహాయంతో కోళ్లను పూడ్చివేశారు.ఇప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పౌల్ట్రీ ఫారంలో పనిచేసే కూలీల రక్త నమూనాలను అధికారులు సేకరించినట్లు సమాచారం.పరిసర ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది గ్రామానికి ఇరువైపుల పహారా నిర్వహించారు.దాదాపుగా 1,50,000 పైగా కోళ్లు ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు.

# ఘనంగా పి ఆర్ టి యూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు. పన్యాల జనార్దన్ రెడ్డి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పి ఆర్ టి యూ ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బుధవారం రోజున జిల్లా కేంద్రంలోని పిఆర్టియు తెలంగాణ కార్యాలయంలో తెలంగాణ సంఘం జిల్లా అధ్యక్షుడు పన్యాల జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా సంఘ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము ఏర్పడక ముందే తెలంగాణ ఉపాధ్యాయుల ఆత్మగౌరవం కోసం 2011 సంవత్సరంలోనే గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి స్థాపించిన సంఘం పి ఆర్ టి యూ అని అన్నారు. తెలంగాణ ఆవిర్భావం అయినప్పటినుండి గాలి రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఉపాధ్యాయుల సమస్యల కోసం అహర్నిశలు కష్టపడుతూ, ఒకానొక సమయంలో ప్రభుత్వాన్నే ఎదిరించి తన ఉద్యోగానికి రాజీనామా చేసి ఉపాద్యాయుల కోసం ఏం ఎల్ సీ గా పోటీ చేయడం జరిగిందన్నారు. నాలుగు సార్లు తను నమ్మిన ఉపాధ్యాయ లోకం అక్కున చేర్చుకోకున్న వారి కోసమే కష్టపడుతూ, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సంఘాన్ని 15 సంవత్సరాలుగా నిలబెడుతూ రాష్ట్రంలోనే గొప్ప సంఘంగా నిలబెట్టిన సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అని తెలిపారు. పి ఆర్ టి యూ తెలంగాణ సంఘ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర అధినాయకత్వానికి, సంఘ వివిధ జిల్లా బాధ్యులకు, సంఘ ప్రాథమిక సభ్యులకు, మండల బాధ్యులకు అందరికీ పేరుపేరునా పి ఆర్ టి యూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బండి సమ్మయ్య,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మధు, రాష్ట్ర ఉపాధ్యక్షుడుగోవర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి తిరుపతి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు యమ రాజు, నాయకులు రాంగోపాల్ రెడ్డి,కర్ణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి లక్ష్యంగా మహిళలకు నర్సరీల ఏర్పాటు

## : దుబ్బాక పుర కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: పురపాలికలో స్వయం సహాయక మహిళా సంఘాల ఆర్థిక స్వలంబన వాటి బలోపేతమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు దానిలో భాగంగా ఐదు వార్డుల్లో మహిళా సంఘాల చేత నర్సరీలను ఏర్పాటును ప్రోత్సహిస్తున్నట్లు దుబ్బాక పుర కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం పురపాలికలోని మల్లయ్యపల్లి వార్డులో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నర్సరీని వాటిలో పెంచుతున్న 10,000 మొక్కల్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో పూల పండ్ల మొక్కలతో పాటు మునగ, గుల్మోహర్ ఉసిరి దానిమ్మ, సీతాఫలం రాగి అశోకా కరివేపాకు వంటి మొక్కలను పెంచి పురపాలికలో నాటించే ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. పురపాలికలోని చెల్లాపూర్ మల్లయ్యపల్లి ధర్మాజీపేట వార్డుల్లో ప్రతి వార్డుకు 5000 చొప్పున 25 వేల పూల పండ్ల అలంకరణ మొక్కలను పెంచేందుకు మహిళా సంఘాలచే నర్సరీలను నిర్వహిస్తున్నామన్నారు. నర్సరీల ద్వారా పెంచే మొక్కలను రూ.10 చొప్పున తామే కొనుగోలు చేసి రానున్న జులై, ఆగస్టు నెలలో పలు వార్డులో నాటేందుకు, ప్రజలకు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఆయన వెంట పురపాలిక మేనేజర్ శ్రీనివాస్ మెప్మా సీఓ రేణుక మహిళా సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

# బిజెపి పార్టీ కుట్రలను ప్రజలు తరిమికొట్టాలి : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గిరి కొండల్ రెడ్డి

మద్దూర్/మేజర్ న్యూస్: భారతదేశంలో భారత రాజ్యాంగం పట్ల బిజెపి అనుసరిస్తున్న కుట్రలను ప్రజలు తరిమికొట్టాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మద్దూరు మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, అన్నారు, ఈ సందర్భంగా దూల్మిట్ట, మండలంలోని జాలపల్లి, తోర్నాల, గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దూల్మిట్ట మండల ఇంచార్జ్ శివరాత్రి కుమార్, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం గ్రామాలలో ర్యాలీలు నిర్వహించి గ్రామాలలోని ప్రజలకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. అనంతరం కొండల్ రెడ్డి, మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి భారత రాజ్యాంగం పట్ల ఎప్పుడు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోడీ, కుట్ర చేస్తున్నారని ఆయన తెలిపారు. భారతదేశంలో దేశ ప్రజలు ప్రశాంతంగా ఉండాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉండాలని ఆయన కోరారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో దేశ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా భారత రాజ్యాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని మార్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న,




కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోల సాయిలు, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, మాజీ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, జిల్లా నాయకులు నారోజు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని వివాహిత అదృశ్యం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్ లో ఓ మతిస్థిమితం లేని మహిళ అదృశ్యమైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. సీఐ ఎం.రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... బీహార్ రాష్ట్రానికి చెందిన బిర్జుసా భార్య సరితా దేవి(35)తో కలిసి బాలాజీ నగర్ లో నివాసం కొనసాగిస్తున్నాడు.భార్య సరితా దేవికి గత కొన్ని నెలలుగా మతిస్థిమితం సరిగా లేకపోవడంతో ఓసారి ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి వచ్చింది. ఈ నెల 8వ తేదీన భార్య ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదు. ఆందోళన చెందినా భర్త తెలిసిన వారి వద్ద ఆచూకీ వెతికిన లభించలేదు. పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పంచాయితీ రాజ్, రెవెన్యూ,మున్సిపల్,మిషన్ భగీరథ అధికారులతో సుదీర్ఘ సమీక్ష



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరం లో పంచాయితీ రాజ్, రెవెన్యూ మున్సిపల్ మిషన్ భగీరథ అధికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం లో దరఖాస్తు చేసుకున్నవారికోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. మండల స్థాయిలో కుల ,ఆదాయ పత్రాలు త్వరిత గతిన అందించాలన్నారు. ఏదైనా సందేహం ఉంటే కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ నెంబర్ 08455276155 ను సంప్రదించాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో వేగం పెంచాలన్నారు. వివిధ మండలలో పైలెట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు లబ్ది దారులకు అందించాలన్నారు. బేస్మెంట్ పూర్తి చేసిన లబ్ది దారులకు ప్రభుత్వం తరపున లక్ష రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలను ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎల్ఆర్ఎస్ పెండింగ్ పూర్తి చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు దారులకు ఫోన్ చేసి ప్రభుత్వం 25శాతం రాయితీ ఇస్తుందని ఈ నెల చివరి వరకు అవకాశం ఉందని దరఖాస్తు దారులకు సమాచారం అందించాలని అధికారులకు సూచించారు.వేసవిలో త్రాగునీరు సమస్య తలెత్తకుండా చేసి ఏదైనా త్రాగు నీరు సమస్య ఉంటే ట్యాంకర్ ద్వారా నీరు అందించాలన్నారు. బోర్ మోటార్ రిపేర్ ఉంటే చేయాలని అధికారులను ఆదేశించారు.ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలన్నారు.మునిపల్ పరిధిలో 100శాతం పన్ను వసూలు చేయాలని ఆదేశించారు.అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు అందించాలని, కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్డీవోలు తాసిల్దార్లు ఎంపీడీవోలు క్షేత్రస్థాయి-ంలో పరిశీలనలు పారదర్శకంగా నిర్వహించాలి.

.మహిళా పెట్రోల్ బంక్ లకు స్థల పరిశీలన చేసి పూర్తి చేయాలన్నారు.జిల్లా లో నూతనంగా ఏర్పడిన తాసిల్దార్ కార్యాలయం మున్సిపల్ కార్యాలయల కోసం స్థల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లా,మండల స్థాయిలో పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులు వేగంగా పరిష్కరించాలి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి,పిడి హౌసింగ్ చలపతి రావు,పిడి డిఆర్డిఓ జ్యోతి, డి పి ఓ సాయి బాబా, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు ఎంపిఓ లు,ఎంపీడీవో లు, తహసిల్దార్లు లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి బోనాలు వార్షికోత్సవం

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని వరిగుంత గ్రామంలో పెద్దమ్మతల్లి బోనాలు వార్షికోత్సవం ఘనంగా జరుపుకున్నారు అమ్మల క న్నా అమ్మ పెద్దమ్మ తల్లి చల్లంగా చూడమ్మా అని వేడుకున్నారు వరిగుంతం గ్రామదేవతలకు బోనాలు సమర్పించిన ముదిరాజ్ సంఘ సభ్యులు. మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో పెద్దమ్మ తల్లి రెండవ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం నాడు నల్ల పోచమ్మ, రేణుక ఎల్లమ్మ, దేవతలకు బోనాల ఊరేగింపు నిర్వహించి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ముదిరాజ్ సంఘ సభ్యులు ప్రతి ఇంటి నుండి బోనాలను అలంకరించి డప్పు చప్పుడు భజంత్రీలతో శివసత్తుల నృత్యాలతో పోతురాజుల గావు కేకలతో గ్రామ కూడళ్లలో ఊరేగింపు నిర్వహించి నల్ల పోచమ్మ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాల వరకు చేరుకొని అమ్మవార్లకు బోనాలు సమర్పించారు.



అనంతరం కొబ్బరికాయలు కొట్టి దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు మహిళలు గ్రామస్తులు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నుల పండగగా ఈ కార్యక్రమాన్ని జరుపుకున్నారు.

# బిజెపి మత రాజకీయాలను అడ్డుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

11-నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : రాజ్యాంగ పరిరక్షణ కోఆర్డినేటర్ ధనలక్ష్మి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మత రాజకీయాలలో అడ్డుకోవడానికి మారుమూల గ్రామాల నుండి ప్రజలను చైతన్యవంతం చేయడానికి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను చేపడుతున్నట్లు నారాయణఖేడ్ జయరాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ జూలూరి ధనలక్ష్మి తెలిపారు బుధవారం నాడు నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల్ బిబిపేట్ ఫతేపూర్ గ్రామాల్లో పాదయాత్రనుదేశించి ఆమె మాట్లాడారు భారతదేశ భిన్నత్వంలో ఏకత్వంగా కాపాడడానికి రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపరంగా ఉంటూ అందరికీ సమాన హక్కులు కల్పించాలని ఆమె గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు బూరులో పోచయ్య మాజీ ఎంపీపీ మల్లేశం మండల పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండు విటల్ బండారి సాయిలు గుండు సురేష్ జి దేవదాస్ మల్గొడ్డి తుకారాం దేవ్ రెడ్డి సంతోష్ రెడ్డి, కృష్ణ గౌడ్



సాయి గుండా రమేష్ రాధాకృష్ణ రఘుపతి రెడ్డి లింగారెడ్డిలు శంకర్ అలిగే సాయిలు సత్య గౌడ్ పోచయ్య హుస్సేన్ నారాయణ, లతోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడ్ జాతర ఏర్పాట్లు,ఆలయ అభివృద్ధి పై నాయకులు,

## అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర జాతర మహోత్సవాన్ని ఏప్రిల్ 17వ తేదీ గురువారం నుండి 22వ తేదీ మంగళవారం వరకు నిర్వహించనున్న సందర్భంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య మరియు మండల, స్పెషల్ ఆఫీసర్ జగదీష్ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావ్(సతీష్), కార్యనిర్వహణాధికారి శివరుద్రప్ప అధ్యక్షతన,అన్ని శాఖల అధికారులతో,ధర్మకర్త మండలి సభ్యులు,పెద్దలతో జాతర ఏర్పాట్లపై, ఆలయ అభివృద్ధి కోసం సమీక్ష సమావేశం నిర్వహించి చర్చించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో ధర్మకర్త మండలి జి.భీమన్న,బోయిని నర్సయ్య,బి.బసంత్ రావు,యూ.బసంత్ రావు,బి.కృష్ణవేణి,జె.దత్తు రెడ్డి,టి.వీరయ్య స్వామి మరియు తాజా మాజీ సర్పంచ్ కేదరినాథ్ పాటిల్, కాంగ్రెస్ పార్టీ రాయికోడ్ మండలధ్యక్షుడు బాలాజీ నర్సింలు, ,నాయబ్ తహశీల్దార్ విజయ్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ మూకీద్,ఎంపీడీఓ షరీఫ్, పంచాయతీ కార్యదర్శి శివశంకర్,మండల అధికారులు, సిబ్బంది,పోలీస్ సిబ్బంది,ఆలయ సిబ్బంది,పలువురు నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ మామిడిపల్లిలో చిన్నారులతో ముచ్చటించిన అధికారి



కంది, సూర్య మేజర్ న్యూస్...కంది మండలంలోని మామిడిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఉన్న చిన్నారులతో మాట్లాడి, వారికి అందిస్తున్న పౌష్టికాహారంపై సమాచారం పొందారు.అంగన్వాడీ కేంద్రానికి వచ్చే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం సమయానికి, సమర్థంగా అందాలని సూచించారు. ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు ఆటపాటల ద్వారా బోధన జరగాలని సూచిస్తూ, చిన్నారి విద్యాభ్యాసంలో సృజనాత్మకత ఉండాలని పేర్కొన్నారు.అడిగిన ప్రతి అంశాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలనీ, సేవల నాణ్యత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలనీ అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కంది ఎంపీడీవో ఎంపీ ఓ గ్రామపంచాయతీ సెక్రటరీ అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి : మెదక్ ఆర్డీవో రమాదేవి

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....ప్రభుత్వ సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల మెదక్ తనిఖీ చేసిన ఆర్డీవోవిద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని మెదక్ ఆర్ డి ఓ రమాదేవి అన్నారు. మెదక్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల మెదక్ బుధవారం ఆర్డిఓ రమాదేవి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా.ప్రభుత్వ సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల కిచెన్ షెడ్డును, డైనింగ్ హాల్ను, స్టోర్ రూమ్ లో నిత్యవసర వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో ఈ నెల 16న పశువుల సంత వేలం పాట



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణంలో గత నెల 29న పశువుల సంత వేలంపాట నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల గత నెలలో పశువుల సంత ప్రభుత్వం నిర్వహించిన దాని కంటే తక్కువ రావడం వల్ల వాయిదా వేయడం జరిగిందని మరియు ఈనెల 16 న బుధవారం పశువుల వేలం పాట నిర్వహిస్తున్నట్లు పశువుల వేలం పాట ప్రభుత్వం నిర్ణయించిన కంటే తక్కువ రావడం వల్ల మళ్ళీ ఈనెల 17 నుంచి 31-3-2026 వరకు వర్తిస్తుందని పశువుల వేలంపాటలో ఆసక్తి ఉన్నవారు పాటలో పాల్గొని మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పేర్కొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మనూర్ మండలం తోర్నల్ గ్రామానికి చెందిన కోటరి మాణిక్ ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 40,500 రూపాయిల చెక్కును బుధవారం లబ్ధిదారులకు అందజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఉప సర్పంచ్ మోసిన్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు నల్గొండ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, నాయకులు దత్తు పటేల్, కాశీనాథ్, లాలప్ప తదితరులు పాల్గొన్నారు.